క్లుప్తంగా

నేడు ఎంపీ, ఎమ్మెల్యే రోడ్‌షో

జమ్మలమడుగు : మైలవరం మండల కేంద్రం నుంచి జమ్మలమడుగు వరకు శనివారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హృషి కేశవరెడ్డి పేర్కొన్నారు. సాయంత్రం 3 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. చేనేత వర్గాలు ఎక్కువగా ఉన్న గ్రామాలైన వేపరాల, దొమ్మరనంద్యాల, మోరగుడి గ్రామాల్లో రోడ్‌షోతోపాటు బహిరంగ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు పరిధిలో పోస్టల్ బ్యాలెట్ కోసం అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.కౌసర్ బాను తెలిపారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 5 తేదీన పీఓ, ఏపీఓ, ఓపీఓలు, 6వ తేదీన పోలీసు శాఖ వారు తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని ఈఆర్‌ఓ కోరారు.

తక్కువ వడ్డీకే గృహ రుణాలు



మాట్లాడుతున్న రాజు, సుధీర్

ప్రొద్దుటూరు కల్చరల్ : గృహాలు నిర్మించుకోవాలనుకునే వారికి తక్కువ వడ్డీకే రుణాలు అందించనున్నట్లు రెప్కోహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ చీఫ్ రెసిడెన్స్ ఆఫీసర్ రాజు, రీజనల్ హెడ్ సుధీర్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌బీఐ సమీపంలో రెప్కోహోమ్ ఫైనాన్స్ నూతన కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000లో రెప్కో హోమ్ ఫైనాన్స్ ప్రారంభించడం జరిగిందని, ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 213 బ్రాంచ్‌ల ద్వారా తమ కస్టమర్లకు సొంతింటి కలలను సాకారం చేస్తున్నామన్నారు. గృహనిర్మాణాన్ని చేపట్టే యజమానులకు వారి ఆర్థిక, వ్యాపార లావాదేవీలను దృష్టిలో ఉంచుకుని రూ.5 లక్షల నుంచి రూ.10 కోట్ల వరకు రుణాలు అందిస్తున్నామన్నారు. ఇన్‌కంటాక్స్, ఐటీ రిటర్న్స్ లేని వారికి కూడా ఇంటి నిర్మాణాలకు రుణాలను అందిస్తామన్నారు. గృహ నిర్మాణం, అపార్ట్‌మెంట్, ఖాళీస్థలం కొనుగోలు, ఇంటి రిపేర్‌లు తదితర వాటికి రుణాలు అందిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ గంగాధరరెడ్డి పాల్గొన్నారు.


అభివృద్ధిని చూసి ఆదరించండి



రోడ్ షోలో మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): గతంలో జమ్మలమడుగు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి త్వరలో జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి కోరారు. శుక్రవారం మైలవరం మండల పరిధిలోని పెద్ద కొమెర్ల, తలమంచిపట్నం, వద్దిరాల, దొడియం, గంగన్నపల్లె, నార్జంపల్లె, మైలవరం, వేపరాల, దొమ్మరనంద్యాల గ్రామాల్లో రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదినారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్‌ఈ ఎస్.రమణ

జమ్మలమడుగు : విద్యుత్ శాఖలో పని చేసే సిబ్బంది ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్‌ఈ ఎస్.రమణ పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు, మైలవరం, ముద్దనూరు, పెద్దముడియం మండలాల్లో పని చేసే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా లో ఓల్టేజీ సమస్య లేకుండా చూసుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో ఎక్కువగా విద్యుత్ వాడకం జరుగుతోందన్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ చౌర్యం అరికట్టే విధంగా క్షేత్ర స్థాయిలో దాడులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసులరెడ్డి, డీఈ రాజగోపాల్, ఏఏఓ రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దముడియం.. అభివృద్ధిమయం

గ్రామ స్వరాజ్యం కల సాకారమైంది. వీధి ముంగిటే సచివాలయం కొలువు దీరింది. ప్రజా సమస్యలకు పరిష్కారం దొరికింది. అటు పక్కనే ఆర్బీకే కేంద్రం ఏర్పడింది. రైతులకు అవసరమైన వాటిని అందిస్తోంది. అక్కడే విలేజ్ హెల్త్ క్లినిక్ వెలిసింది. బాధితుల జబ్బులను నయం చేస్తోంది. సర్కారీ బడులకు కొత్త కళ వచ్చింది. పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందుతోంది. వెరసి ప్రగతి పరుగులెత్తింది. సంక్షేమం వెల్లివిరిసింది. ప్రజల్లో ఆనందం నెలకొంది.



పెద్దపసుపులలో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు భవనం

- రూ.కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రతి గ్రామానికి నూతన హంగులు
- ప్రజలకు స్థానికంగానే అన్ని సౌకర్యాలు

పెద్దముడియం : పెద్దముడియం మారుమూల మండలం. కావున ఏళ్ల తరబడి అభివృద్ధికి దూరంగా ఉండేది. అయితే ప్రస్తుతం ప్రగతి పథంలో పయనిస్తోంది. మండలంలో మొత్తం 22 గ్రామ పంచాయతీలు, 24 గ్రామాలు ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి ఊరి రూపురేఖలు మారిపోయాయి.



పెద్దముడియం-సుద్దపల్లె మధ్యలో వేసిన తారు రోడ్డు

ప్రయాణం సులభతరం

మండల వ్యాప్తంగా అధ్వానంగా ఉన్న రోడ్ల స్థానంలో నూతన రోడ్లు నిర్మించడంతో ప్రయాణం సులభతరం అయింది. దాదాపు రూ.30 కోట్లతో పెద్దముడియం-సుద్దపల్లె, పాంపల్లె-కొండసుంకేసుల, చిన్నపసుపుల-చిన్నముడియం, ఉలవపల్లె-కాకిరేనిపల్లె, పెద్దపసుపుల-ఎస్.కొట్టాలపల్లె రోడ్లు నిర్మించారు. రూ.2.5 కోట్లతో గుండ్లకుంట-పాలూరు రహదారి పనులు జరుగుతున్నాయి.

» రైతులకు భరోసా

రైతులకు అవసరమైన సేవలను ప్రభుత్వం వారి దరికే చేర్చింది. ఇందుకోసం గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలు(ఆర్‌బీకేలు) ఏర్పాటు చేసింది. మండల వ్యాప్తంగా 12 ఆర్‌బీకేలు ఏర్పాటు చేశారు. వాటికి రూ.2.87 కోట్లతో భవనాలు నిర్మిస్తున్నారు. 8 పూర్తి కాగా, 4 నిర్మాణ దశలో ఉన్నాయి. ఆర్‌బీకే కేంద్రాల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలతోపాటు ఎరువులను ప్రభుత్వ ధరలకే అందజేస్తున్నారు. పంట నష్టం జరిగినప్పుడు ఆర్బీకే సిబ్బంది ప్రభుత్వానికి తెలియపరచి ఇన్‌పుట్ సబ్సిడీ, పరిహారం రైతుల ఖాతాల్లో పడే విధంగా చేస్తున్నారు. రైతులకు పంటల సాగులో మెలకువలు, సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

» ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

మన బడి నాడు-నేడు కార్యక్రమం కింద మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టుకుంది. అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలు సర్వాంగ సుందరంగా మారి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా మారాయి. మొదటి విడతలో 23, రెండో విడతలో 11 పాఠశాలలను దాదాపు రూ.7 కోట్లతో ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, గోరుముద్ద, విద్యా సామగ్రి, పౌష్టికాహారం తదితరాలు అందించడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. పరీక్ష ఫలితాలు మెరుగు పడ్డాయి.

» నూతన పోలీస్‌స్టేషన్ భవనం

బ్రిటీష్ కాలంలో నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో 2009లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నూతన భవనానికి భూమిపూజ చేశారు. ఆయన మరణానంతరం నూతన భవనానికి నోచుకోలేదు. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రూ.1.20 కోట్ల నిధులు విడుదల కావడంతో ఆధునిక సౌకర్యాలతో పోలీస్ స్టేషన్ భవనం పూర్తి చేశారు.

» ప్రజారోగ్యానికి ప్రాధాన్యత

ప్రభుత్వం ప్రజారోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది. మండలంలోని పెద్దముడియం, మేడిదిన్నె పీహెచ్‌సీలను నాడు-నేడు కింద రూ.80 లక్షలతో ఆధునికీకరించారు. గ్రామాల్లో రూ.2.08 కోట్లతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మిస్తున్నారు. వాటిలో 7 భవనాలు పూర్తి కాగా, 5 నిర్మాణ దశలో ఉన్నాయి. వాటిలో వైద్య సిబ్బందిని నియమించి వైద్యసేవలు అందిస్తున్నారు.

ప్రజల చెంతకే పాలన



పాలూరు గ్రామ సచివాలయం

మండల వ్యాప్తంగా 12 గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు. వాటికి రూ.5.23 కోట్లతో కొత్త భవనాలు నిర్మిస్తున్నారు. 11 పూర్తి కాగా 1 నిర్మాణ దశలో ఉంది. ప్రజలకు ప్రభుత్వ పరమైన అన్ని రకాల సేవలు సచివాలయాల్లో అందుతున్నాయి. గ్రామాల్లో తమ సమస్యలన్నీ పరిష్కారం అవుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



భీమగుండం గ్రామ రైతు భరోసా కేంద్రం



పెద్దముడియం నూతన పోలీస్‌స్టేషన్



ఆధునికీకరించిన మేడిదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



కొండసుంకేసుల వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్

ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉన్నా



జమ్మలమడుగు : ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉన్నానని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 20వ వార్డు పలగాడీ వీధి నుంచి ఛొంకా వీధి, గూడుమస్తాన్ వలి దర్గా వీధితోపాటు పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వార్డులో ఏదైనా సమస్య ఉందని తన దృష్టికి వచ్చిన వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి పరిష్కరించి స్థానిక ప్రజలకు అండగా ఉన్నానన్నారు. ఎప్పుడూ సమస్యలను పట్టించుకోని, ఎక్కడో క్లబ్బుల్లో తిరిగే వ్యక్తి కావాలో, తాను కావాలో ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. అవ్వతాతలకు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ల పంపిణీ జరుగుతుందన్నారు. కావున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తేవాలన్నారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ గౌసలాజం, హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ విజయలక్ష్మి, కౌన్సిలర్ గౌరీనాథ్‌రావు, హృషికేశవరెడ్డి, కత్తి శ్రీనివాసులరెడ్డి, పాలూరు నరసింహులు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణం 4, 8వ వార్డులలోని రైల్వేగేటు క్రిష్టియన్ లైన్, కరెంటు ఆఫీస్ కార్యాలయాల వెనుక వీధులలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 8 వార్డులోని రజకుల వద్దకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని దుస్తులను ఐరన్ చేశారు. తర్వాత ఓ చిన్న హోటల్ వద్దకు వద్దకు వెళ్లి అక్కడ వృద్ధులు దోసెలు వేస్తుంటే చూసి.. ఆమె కూడా దోసెలు వేసింది. ఇలా ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్లు కల్లూరు సునీత, దేరుంగల వెంకట లక్ష్మమ్మతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో ఎర్రగుంట్ల జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు ఎం.సుధీర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపమండలాధ్యక్షులు పొన్న శ్రీనుతోపాటు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎర్రగుంట్ల : ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

వైఎస్సార్‌సీపీ పాలనను ఆశీర్వదించండి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. మండల పరిధిలోని పెద్దశెట్టిపల్లె గ్రామంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే ఇంటింటి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు జగనన్న ప్రభుత్వం ఎక్కువ మేలు చేసిందన్నారు. రైతు భరోసా మొత్తాన్ని రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచారని, జగనన్న అమ్మ ఒడి రూ.17 వేలు చేశారని వివరించారు. చెప్పిన పథకాలను జగన్ మాత్రమే అమలు చేస్తారనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ప్రచారంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బండిఆత్మకూరు సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మధుసూదన్, మాజీ జెడ్పీటీసీ పల్లా భాస్కర్‌రెడ్డి, గోపిరెడ్డి రామలింగారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, కొత్తపేట జయరామిరెడ్డి, ఎంపీటీసీ ప్రసాద్, కాసా వెంకటరెడ్డి, కల్లూరు నాగమునిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, బోడెల మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డులో ఆయన ఇంటింటా తిరుగుతూ పట్టణ ప్రజలకు రోజు తాగునీరు అందించిన ఘనత మున్సిపల్ పాలకవర్గానిదేనన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రత్యేక చొరవతో పనులు పూర్తి చేయించి నీరు సరఫరా చేయిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భీమునిపల్లి నాగరాజు, పద్మశాలీయ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బ్యాంక్ వద్ద వృద్ధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

జగనన్నను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు

రాజుపాళెం : సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు అమలవుతాయని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ముడియం గౌతమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని టంగుటూరు గ్రామంలో ఆయన కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగారు. ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్, మాజీ చైర్మన్‌లు నరసింహారెడ్డి, గోనా వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ధనిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గోనా రఘురామిరెడ్డి, నరసింహారెడ్డి, మహేష్‌రెడ్డి, సుభాన్, వెంకటసుబ్బన్న, ఎస్సీ కాలనీ యూత్ పాల్గొన్నారు.

వృద్ధులకు కనీస సౌకర్యాలు కల్పించండి

– బ్యాంకు అధికారులతో ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : ఎండల్లో బ్యాంకుకు వస్తున్న వృద్ధులు, దివ్యాంగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. సాంకేతిక సమస్యల కారణంగా తమకు పింఛన్ ఇవ్వలేదని వృద్ధులు పలువురు ఫిర్యాదు చేయడంతో ఆయన శుక్రవారం స్థానిక ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లారు. ఈ సందర్భంగా రోడ్డుపైన ఉన్న వృద్ధులు ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతినెల తమకు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇచ్చేవారని, ఇప్పుడు బ్యాంకుకు వెళ్లాలని అధికారులు చెబుతున్నారన్నారు. బ్యాంకుకు వస్తే అధికారులు తిప్పుకుంటున్నారని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే బ్యాంకు అధికారులతో మాట్లాడారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి వెంటనే పింఛన్లు పంపిణీ చేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మురళీనాథరెడ్డి పాల్గొన్నారు.



రాజుపాళెం : కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రొద్దుటూరు : ఎన్నికల ప్రచారంలో రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి

మంచి చేసిన పార్టీనే ఎన్నుకోండి

ప్రొద్దుటూరు : మంచి చేసిన పార్టీనే ఎన్నుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. స్థానిక పద్మశాలీయ కల్యాణ మండపంలో శుక్రవారం డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల జగనన్న ప్రభుత్వంలో రెండేళ్లు కరోనాకు సరిపోయిందన్నారు. కరోనాలో ప్రజలందరికీ తాను అందుబాటులో ఉండి సాయం చేశానని తెలిపారు. కరోనా సోకడంతో ప్రాణాపాయంలో తాను 40 రోజులు ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య పోరాటం చేశానన్నారు. అన్ని ప్రాంతాల్లో రసాయనాలతో స్ప్రే చేయించామని, కూరగాయాలు, నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించామన్నారు. ఏఎన్‌ఎంలకు, మున్సిపల్ కార్మికులకు, విలేకరులకు తన వంతు సాయం చేశానని తెలిపారు. మిగిలిన మూడేళ్ల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. పట్టణాన్ని ఎప్పటి నుంచో పట్టి పీడిస్తున్న మార్కెట్ నిర్మాణం, బస్టాండ్ నిర్మాణ పనులను వేగంగా చేపడుతున్నామని చెప్పారు. పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణం, వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. చెప్పిన మాట మేరకు జగనన్న డ్వాక్రా రుణాలను మాఫీ చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు మాత్రం 2014లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, మరో మారు ఆయన హామీలను నమ్మవద్దని తెలిపారు. పట్టణ ప్రజలందరికీ తాగునీటి సమస్యను పరిష్కరించామన్నారు. చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను, తన మానవత్వాన్ని గమనించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, గరిశపాటి లక్ష్మీదేవి, అలవలపాటి అరుణాదేవి, కసిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు

ప్రొద్దుటూరు క్రైం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 13న జరిగే ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్టారావు, డీఎస్పీ మురళీధర్ తెలిపారు. స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ రమణారెడ్డి, ఎస్‌ఐలు చిరంజీవి, శివప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని జిల్లా అడిషనల్ ఎస్పీ కృష్టారావు తెలిపారు. శుక్రవారం డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో స్థానిక హైదర్‌ఖాన్ వీధి, కేహెచ్‌ఎం స్ట్రీట్, బీజీఆర్ ఏరియా, మండలంలోని ఈశ్వర్‌రెడ్డినగర్, పెన్నానగర్ ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్, ఎస్‌ఐ మంజునాథ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, కేంద్ర సాయుధ బలగాలు

సమస్యాత్మక కేంద్రాలపై నిఘా

ముద్దనూరు : సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లపై పోలీసులు ప్రత్యేక నిఘా వుంచారని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ వెంకట్రాముడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన డీఎస్పీ డాక్టర్ టీడీ యశ్వంత్‌తో కలిసి మండలంలోని రాజులగురువాయిపల్లె, వేల్పుచెర్ల గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, సీఐ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



రాజులగురువాయిపల్లెలో మాట్లాడుతున్న ఎస్‌బి అదనపు ఎస్పీ వెంకట్రాముడు

కాశినాయన కల.. సాకారమైన వేళ

- ప్రగతి పథంలో పల్లెలు
- పల్లెల్లో ఇంటికే వైద్యం
- లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీరు
- అందమైన రోడ్లు

కాశినాయన: బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండల వాసుల దశాబ్దాల కల నెరవేరింది. గ్రామాల ముంగిటకే పరిపాలన వచ్చింది. ఇంటి దగ్గరే వైద్యం అందుతోంది. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రేపురేఖలు మారాయి. దీనికి తోడు పల్లెల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడంతో జనం కష్టాలు తీరాయి.

రూ.35 కోట్లతో లిఫ్ట్‌ఇరిగేషన్ పనులు

రైతుల చిరకాల కోరిక నెరవేరింది. గత టీడీపీ ప్రభుత్వంలో లిఫ్ట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మరిచారు. ప్రస్తుత ప్రభుత్వంలో రూ.35 కోట్ల ఖర్చుతో తెలుగుగంగ ఎడమ కాలువ నుండి లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా వరికుంట్ల, కొండ్రాజుపల్లె, ఇటుగుల్లపాడు, సావిశెట్టిపల్లె, గంగసపల్లె, గొంటువారిపల్లె, బాలాయపల్లె చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించేందుకు నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే తెలుగుగంగ ఎడమ కాలువ నుంచి వరికుంట్ల చెరువుకు 8 కిలోమీటర్లు పైపులైను వేశారు. త్వరలో చెరువులకు నీరు అందించనున్నారు.

ప్రజల చెంతకే పాలన

ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ చిన్న పని ఉన్నా మండల కేంద్రాలకు వెళ్లి పడిగాపులు కాసేవారు. గ్రామాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజల చెంతకే పాలనను తీసుకువచ్చారు. మండలంలో 11 గ్రామ సచివాలయాలను రూ.4.5 కోట్లతో నిర్మించారు. గ్రామ సచివాలయాలకు వెళ్లి ప్రజలు తమ పనులను చక్కబెట్టుకుంటున్నారు.

పల్లెలోనే వైద్యసేవలు

వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల ద్వారా పల్లె ముంగిటకే వైద్యసేవలు వచ్చాయి. ప్రతి విలేజ్ క్లినిక్‌కు ఒక డాక్టర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో ఇంటి వద్దకే వెళ్లి ప్రజలకు వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారు. రూ.1.67 కోట్లతో 8 వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు.

ఆర్బీకేల ద్వారా ఎరువులు

మండలంలోని 11 గ్రామ సచివాలయాలకు అనుసంధానంగా రూ.2.30 కోట్లతో రైతుభరోసా కేంద్రాలను నిర్మించారు. ఈ కేంద్రాల్లో రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. అంతేకాకుండా ఈ–క్రాప్ నమోదు ద్వారా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కూడా అందిస్తున్నారు. ప్రతి పంటను ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఈ–క్రాప్ చేస్తుండటంతో ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు నష్టపోయినప్పుడు నష్టపరిహారం అందుతుంది.



కొండ్రాజుపల్లె గ్రామ సచివాలయ సముదాయం



వరికుంట్ల గ్రామ సచివాలయం

అందమైన రోడ్లు

మండలంలో దాదాపు రూ.23 కోట్లతో తారురోడ్లు నిర్మించారు. ఓబుళాపురం నుంచి వరికుంట్లకు రూ.15 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. చెన్నారెడ్డిపల్లె నుండి కొండపేట వరకు రూ.4 కోట్లతో నూతనంగా తారురోడ్డు నిర్మించారు. అలాగే గంగసపల్లె నుంచి ఆకులనారాయణపల్లె, నరసాపురం నుంచి మూలపల్లె, ఇటుగుల్లపాడు నుంచి పాశంవారిపల్లె తారురోడ్ల నిర్మాణ పనులు 90 శాతం పూర్తయ్యాయి. అలాగే గ్రామాల్లో రూ.3.45 కోట్లతో అందమైన సిమెంటు రోడ్లు నిర్మించారు.

ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయి. 20 సంవత్సరాల క్రితం కట్టిన ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడు ద్వారా ఆధునీకరించి రూపురేఖలు మార్చివేశారు. నాడు–నేడు మొదటి, రెండవ విడతల్లో 35 పాఠశాలలను రూ.3 కోట్లతో ఆధునీకరించారు. విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్లు, బెంచీలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన చేపట్టారు. ఈ ఏడాది పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు.

రూ.5 కోట్లతో ఆలయాల నిర్మాణాలు

దేవదాయశాఖ ద్వారా రూ.5 కోట్లతో పలు గ్రామాల్లో రామాలయాలు, శివాలయాల నిర్మాణాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అంతేకాకుండా తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీకాలనీలలో రూ.2 కోట్లతో 20 రామాలయ నిర్మాణాలు చేపట్టి పనులు జరుగుతున్నాయి.

పోలీసుస్టేషన్ ఏర్పాటు

మండలంలో నరసాపురం కేంద్రంలో పోలీసుస్టేషన్‌ను ఏర్పాటు చేశారు. గతంలో మండలంలోని 7 పంచాయతీలు కలసపాడు పోలీసుస్టేషన్ పరిధిలోకి, 8 పంచాయతీలు బి.కోడూరు పోలీసుస్టేషన్ పరిధిలో ఉండేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మండలానికి నూతనంగా పోలీసుస్టేషన్‌ను ఏర్పాటు చేశారు.



వరికుంట్లలోని వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్


నరసాపురం రైతుభరోసా కేంద్రం


బాలాయపల్లెలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్

క్లుప్తంగా

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త


అవగాహన కల్పిస్తున్న అధికారి నరసింహారెడ్డి

బి.కోడూరు : సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోరుమామిళ్ల మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి సూచించారు. శుక్రవారం బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్దుళ్లపల్లె గ్రామంలో ఫ్రైడే–డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమలార్వా నియంత్రణ, డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా వంటి జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలను చైతన్యపరచాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఎం నూర్జహాన్, ఎంఎల్‌హెచ్‌పీ అశ్వని, ఆశా కార్యకర్త మంజుల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

పోరుమామిళ్ల: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం పోరుమామిళ్ల బస్టాండు ఆవరణలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి. రమణారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎండలు మండిపోతున్నాయని, ఉదయం 7 గంటలకే బయటకు రావడానికి జనం భయపడుతున్నారన్నారు. పరిస్థితి గమనించి ఎస్టీయూ ఆధ్వర్యంలో ప్రయాణికులకు, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించామని, కరోనా సమయంలో పేదవారికి సహాయం చేశామని, రక్తదానం చేశామని, ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెటీరియల్, కేరీర్ గైడెన్స్ అందించామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ రాష్ట్ర కౌన్సిలర్లు సుబ్రమణ్యం, చంద్రహాసరెడ్డి, ఎస్టీయూ నాయకులు చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, రమణ పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

కాశినాయన : మండలంలోని ఓబుళాపురం సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలో ఉంటున్న గంగమ్మ (62) అనే అనాథ వృద్ధురాలు శుక్రవారం మృతిచెందింది. వివరాల్లోకి వెళితే చింతకొమ్మదిన్నె గ్రామంలో రోడ్డుపైనే ఉంటూ జీవనం సాగిస్తున్న గంగమ్మను స్థానికులు రెండు నెలల క్రితం వివేకానంద సేవాశ్రమంలో చేర్పించారు. అయితే శుక్రవారం ఆమె అనారోగ్యంతో మృతి చెందింది. వృద్ధురాలికి ఆశ్రమం నిర్వాహకులు సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు కర్నాటి మద్దిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

బ్రహ్మంగారిమఠం: జిల్లా ఎస్పీ సిద్దార్థ్‌కౌశల్ ఆదేశాల మేరకు బి.మఠం ఎస్‌ఐ విద్యాసాగర్ ఆద్ధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మండలంలోని తోట్లపల్లె, గుండాపురం, నరసన్నపల్లె, పిసీ పల్లె, డి.నేలటూరు గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

దౌర్జన్యంతో గెలవాలని చూస్తున్న 'పుట్టా'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : నియోజకవర్గంలో అరాచకాలు సృష్టించి, దౌర్జన్యాలు చేసి పుట్టా సుధాకర్‌యాదవ్ ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం చాపాడు మండలం ఖాదర్ పల్లెలో గురువారం జరిగిన ఘటనపై ఆయన మాట్లాడారు. మైదుకూరులో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు వెళ్లాడనే అక్కసుతో ఖాదర్‌పల్లెకు చెందిన యాపరాలపల్లె జాఫర్‌పై టీడీపీ వర్గీయులు దాడి చేయడం శోచనీయమని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అభిమానిగా ఉంటూ వైఎస్ జగన్‌ను చూసేందుకు వచ్చిన జాఫర్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న జాఫర్‌ను చూసేందుకు వెళ్లిన ఖాదర్‌పల్లెకు చెందిన మహబూబ్ బాషా (బొలెరో బాషా)ను కిడ్నాప్ చేసి దువ్వూరు మండలం నారాయణపల్లె వద్ద సుధాకర్ యాదవ్ స్వయంగా బలవంతంగా టీడీపీ కండువాను వేశారని తెలిపారు.

అలజడి సృష్టించేందుకు యత్నం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఈ ఐదేళ్ల ప్రశాంతంగా ఉందని, ఎలాంటి ఘర్షణలు, దౌర్జన్యాలు, హత్యాయత్నాలు లేవని అన్నారు. అయితే ఎన్నికలకు ముందు భయభ్రాంతులను సృష్టించాలని టీడీపీ నేతలు గురువారం ఖాదర్‌పల్లెలో అరాచకం సృష్టించారని ఆరోపించారు. సుధాకర్‌యాదవ్ పొరపాటున ఎమ్మెల్యే అయితే సామాన్యులకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. మైదుకూరును అల్లకల్లోలం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలో లేనప్పుడే ఇంత చేస్తున్నాడంటే సుధాకర్ యాదవ్ అధికారంలోకి వస్తే సామాన్యులు బతకగలరా అని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గం ప్రజలు ఎవరి పాలనలో శాంతిభద్రతలు ఉన్నాయో, ఎవరు వస్తే దౌర్జన్యాలు పెచ్చరిల్లుతాయో ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నిక కావాలని తాను భావిస్తున్నానని తెలిపారు. అయితే సుధాకర్‌యాదవ్ దౌర్జన్యంతో గెలవాలని చూస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యం కావాలా, రాక్షస పాలన కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు.

సుధాకర్ యాదవ్‌దే బాధ్యత

ఖాదర్‌పల్లెకు చెందిన మహబూబ్ బాషా (బొలెరో బాషా) మాట్లాడుతూ ఆస్పత్రిలో ఉన్న జాఫర్‌ను పరామర్శించేందుకు వెళ్లగా ఖాదర్‌పల్లెకు చెందిన లాల్ బాషా, ఫకృద్దీన్, జాకీర్ మరికొందరు తనను బలవంతంగా కిడ్నాప్ చేశారని ఆరోపించారు. దువ్వూరు మండలం నారాయణపల్లె వద్దకు తీసుకెళ్లారని అక్కడ సుధాకర్‌యాదవ్ తనకు బలంతంగా టీడీపీ కండువా వేశారని తెలిపారు. తనకు తన కుటుంబానికి ఎలాంటి హాని జరిగినా అందుకు సుధాకర్ యాదవ్‌దే బాధ్యత అని పేర్కొన్నారు.

■ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మైదుకూరు పట్టణంలోని ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ గెలిస్తేనే కుటుంబాలు బాగుపడతాయని పేర్కొన్నారు. వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు లింగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, కోఆప్షన్ సభ్యులు ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, ట్రాక్టర్ గౌస్, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, భరత్ కుమార్ రెడ్డి, గోశెట్టి రామచంద్ర, షౌకత్, అక్బర్, పి.రామచంద్రారెడ్డి, నాయబ్ రసూల్, జాఫర్, కందనూరి షరీఫ్ పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మితే నట్టేట మునిగినట్లే


బద్వేలు అర్బన్ : బాలాయపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి


అట్లూరు: కుంభగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్: ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని, ఆయనను నమ్మి ఓట్లు వేస్తే నట్టేట ముంచేస్తారని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వనంపుల పంచాయతీలోని బాలాయపల్లె, గోపాలపురం గ్రామాల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి 600కు పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చిన్నసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు జయసుబ్బారెడ్డి, ఓబులేసు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ముస్లింల సంక్షేమం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే ముస్లింల సంక్షేమం సాధ్యమని సివిల్ సప్లయ్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, అల్లాబకాష్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఉమర్‌లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులోని మహబూబ్ నగర్, శివానగర్‌లలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్య, ఉద్యోగ అవకాశాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించారని, ఆ రిజర్వేషన్‌ను ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి కాపాడుతూ కొనసాగిస్తూ వస్తున్నారని కొనియాడారు. ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు హసన్, మౌలాలి, నాగేశ్వర్‌రావు, నాగటబుల్‌రెడ్డి, నూరుల్లా, షంషీర్, ఖాదర్‌బాష, గౌస్, నాయబ్, పఠాన్‌కరీముల్లా పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించుకుంటేనే భవిష్యత్తు

పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన జగనన్నను గెలిపించుకుంటేనే ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ జి.కేశవరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గల ఐలమ్మకాలనీలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నవరత్నాలు పథకాల ద్వారా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా కన్వీనర్ చెన్నకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు మహేశ్వర్‌రెడ్డి, చంద్ర, బాబు, సిద్దమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

అట్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులాంటివని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మండల పరిధిలోని కుంభగిరి సచివాలయం పరిధిలో కుంభగిరి, కుంభగిరి బీసీకాలనీ, ఎస్సీకాలనీలలో శుక్రవారం సాయంత్రం అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రొండామల్లికార్జునరెడ్డి, పాలకొండు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కడప ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డికి ఒక ఓటు, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు ఒక ఓటు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముడమాల బాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బోవిళ్ల పిచ్చిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మన్యంమల్లికార్జునరెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు చిన్నగంగయ్య, సర్పంచ్‌లు గంగమ్మ పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించండి

పోరుమామిళ్ల: ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 59 నెలల్లో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పీఆర్ ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నాగలకుంట్ల, అక్కలరెడ్డిపల్లె, కొత్రపాటిపల్లె, ముసల్‌రెడ్డిపల్లె, కవలకుంట్ల, దమ్మన్నపల్లె పంచాయతీలకు వెళ్లి ఆయా పంచాయతీల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో ఎంపీ అభ్యర్థిగా అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సుధను గెలిపించుకోవడం ద్వారా మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు రామ్మోహన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ లక్కినేని ఓబయ్య, సీతారామిరెడ్డి, గురుస్వామి, శ్రీను, సుబ్బయ్య, బాలుడు పాల్గొన్నారు.


బద్వేలు అర్బన్ : మహబూబ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న సుందర్‌రామిరెడ్డి, అల్లాబకాష్, ఉమర్


ఐలమ్మకాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి


పోరుమామిళ్ల : సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

ఫ్యాన్ జోరు.. ప్రచార హోరు

బ్రహ్మంగారిమఠం: ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీ నరసన్నపల్లెలో ఎమ్మెల్యే తనయుడు ఎస్.అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డిలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సింగల్‌విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, స్థానిక నాయకులు ఉమాపతి, భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పి.రామయ్య, సుబ్బరాజ, నాగయ్యయాదవ్, పార్టీమండల రజకసంఘం అధ్యక్షుడు గురుమూర్తి, జోగయ్య, అంకిరెడ్డిపల్లె రామిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను ఆదరించండి

దువ్వూరు : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌ను మరో మారు ఆదరించాలని నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని పెద్దబాక్రాపురం, జిల్లెల్ల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లగట్ల లక్ష్మిరెడ్డి, కామాక్షిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, నాయకులు గుద్దేటి కొండారెడ్డి, గద్దే ఖలందర్, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

చాపాడు: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిపిస్తే రాష్ట్రంలోని ప్రజలందరికీ మేలు జరుగుతుందని రాష్ట్ర నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్ ఓ రసూల్ సాహెబ్ అన్నారు. మండలంలోని కేతవరం గ్రామంలోని మసీజిద్ వద్ద శుక్రవారం దూదేకుల కులస్తులతో నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్ సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కర్నాటి నారాయణరెడ్డి, జయరాజు, మస్తాన్ వలి, దస్తగిరి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

మైదుకూరు : ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోడళ్లు శెట్టిపల్లె కవితారెడ్డి, శెట్టిపల్లెవిష్ణుప్రియా రెడ్డి శుక్రవారం పట్టణంలో ప్రచారం చేశారు. ఆరో వార్డులోని వాసవినగర్, కొత్తకొట్టాలు తదితర ప్రాంతాల్లో వారు ఇంటింటికి తిరిగి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లె రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. షౌకత్, అక్బర్, షేక్ జిగిని, కందనూరు షరీఫ్, జమాల్‌బాషా, ట్రాక్టర్ గౌస్, ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, భరత్ కుమార్‌రెడ్డి, గౌస్, గౌస్‌పీర్, నాయబ్ రసూల్, ముజాఫర్, కిరణ్మయి, కౌన్సిలర్లు వెంకటసుబ్బన్న పాల్గొన్నారు.


దువ్వూరు : ఎన్నికల ప్రచారంలో శెట్టిపల్లె నాగిరెడ్డి

జగనన్న సంక్షేమ సారథి

ఖాజీపేట : సంక్షేమ సారథి జగనన్నను ఆదరించి, ఎమ్మెల్యే అభ్యర్థిగా రఘురామిరెడ్డిని గెలిపించాలని ఆయన సోదరుడు శెట్టిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఖాజీపేట మండలంలో ఆంజనేయకొట్టాలు గ్రామంలో ఎమ్మెల్యే కుమారుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి, త్రిపురవరం, కొమ్మలూరులో ఎమ్మెల్యే సోదరుడు శెట్టిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాదర్ రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాగసుబ్బారెడ్డి, సర్పంచ్ పెద్దిరెడ్డి, ఎంపీటీసీ పార్వతి, నాగేశ్వర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్, సుబ్బారెడ్డి, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


మైదుకూరు : మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న శెట్టిపల్లె కవితారెడ్డి, శెట్టిపల్లె విష్ణు ప్రియారెడ్డి


ఖాజీపేట: త్రిపురవరంలో ప్రచారం చేస్తున్న శెట్టిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో కొనసాగుతున్న చేరికలు

కాశినాయన: మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తాము సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు తిరిగి అందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం బసనపల్లె, కొండ్రాజుపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, గురుబ్రహ్మం, వెంకటసుబ్బయ్యఆచారి, వెంకటసుబ్బయ్య, బాలయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలంలోని చిన్నాయపల్లె గ్రామంలో విష్ణుశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గురివిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దువ్వూరు : దువ్వూరు మండలం పెద్దబాక్రాపురం గ్రామానికి చెందిన మామిళ్ల రమణారెడ్డి, మహేంద్రారెడ్డి, సహదేవరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వేంపల్లె నడిపి గంగులు, గంగరాజులతో పాటు 30 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం పార్టీలో చేరిన వీరికి నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, నల్లగట్ల లక్ష్మిరెడ్డి, కామిక్షిరెడ్డి, గుద్దేటి కొండారెడ్డి పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి